పరిసరాల పరిశుభ్రతతోనే గ్రామాలు సుందరీకరణ

విశాలాంధ్ర-హుకుంపేట : పరిశుభ్రంగా ఉంటే గ్రామాలు ఎంతో సుందరంగా కనిపిస్తాయని ఎస్ఆ ర్కేటీఎస్ఆర్ ప్రాజెక్టు మేనేజర్ ఆలీకాన్ పేర్కొన్నారు.మండలంలో రంగశీల పాఠశాల వద్ద మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రన్స్పోర్టు వారి ఆధ్వర్యంలో ఎస్ఆర్క్- టీఎస్ఆర్ సిబ్బంది స్వచ్ఛత హీసేవ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 516 జాతీయ రహ దారి నిర్మించే క్రమంలో గ్రామాలు అందగా కనిపించాలనే లక్ష్యంతో ఈ సేవ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్యంగా పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల వద్ద పరిశుభ్రత లోపిస్తే తమ సిబ్బందితో శుభ్రం చేయిస్తామని పేర్కొన్నారు. రహదా రిని అనుకొని ఇరువైపుల మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నామ ని రానున్న కాలంలో ఇరువైపుల పచ్చని మొక్కలతో సుందరైన హైవేగా కానిపిస్తుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో అదార్టీ ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కుంబిడిసింగి బ్రిడ్జి సమస్య బాబు దృష్టికి తీసుకెళ్తాం

బ్రిడ్జిని పరిశీలిస్తున్న రాష్ట్ర నాయకులు సుబ్బారావు, రమేష్ నాయుడు

విశాలాంధ్ర-జిమాడుగుల : కుంబిడిసింగి బ్రిడ్జి సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు కొట్టగుల్లి సుబ్బారావు, కిల్లు రమేష్ నాయుడు, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ అన్నారు.ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కుంబిడిసింగిలో హాజరైన వారు కుమ్మిడిసింగి కార్యక్రమంలో హాజరైన వారు కుంబిడి సింగి సమీప బ్రిడ్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ఐదు సంవత్సరాల పరిపాలనలో ఎక్కడ బ్రిడ్జి, రహదారులు నిర్మాణాలు జరగలేదని, వైసిపి పాలనలో గిరిజన ప్రాంతం 30 ఏళ్ల వెనక్కి పోయిందని వారన్నారు. ఈ బ్రిడ్జి సమస్య సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారమాయే విధంగా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

100 రోజుల పాలనపై ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర-హుకుంపేట : ఎన్డీఏ కూటమి 100 రోజుల పాలన సాధించిన విజయాలు ప్రజలు అందించిన బరోసాపై మండలంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. మండలంలో పరిధిలో గల వి వి ద గ్రామల లో తెదేపా,బాజాపా, జనసేన నాయకులు, సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారు లు కలసి ప్రతి ఇంటికి తిరిగి ఇదే మంచి ప్రభుత్వం అని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటరావు మాట్లాడు తూ కూటమి ప్రభుత్వ ఏర్పాడిన తరువాత జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించామని అలాగే వారికి ఉన్న సమస్యలు తెలుసుకోవాటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ 100 రోజుల పాలనలో అణిచివేతలు, కూల్చివేతలే

- కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలో అభివృద్ధి, సంక్షేమం
- మాజీ మంత్రి మణికుమారి, రాష్ట్ర నాయకులు సుబ్బారావు, రమేష్ నాయుడు
- కుంబిడిసింగిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

విశాలాంధ్ర-జి మడుగుల : మండల కేంద్రంలో .ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే సంక్షోభంలోనూ సంక్షేమ అందించి అభివృద్ధికి రెక్కలు తొడిగి మొదటి 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటుంది కూటమి ప్రభుత్వం అని మాజీ మంత్రి మని కుమారి తెదేపా రాష్ట్ర కార్యదర్శులు కొట్టగుల్లి సుబ్బారావు, కిల్లు రమేష్ నాయుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం ద్వారా ప్రతి నాయకుడు ప్రజల వద్దకు వెళ్లి ఎన్డీఏ కూటమి 100 రోజుల పాలనలో ఎటువంటి సంక్షేమం అభివృద్ధి చేశాము ప్రజలకు వివరించాలని శుక్రవారం జిమాడుగుల మండలం కుంబిడిసింగి, అండంగిసింగి గ్రామాల్లో కార్యకర్తలు సచివాలయం సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి అభివృద్ధి సంక్షేమం ఈ 100 రోజు పాలనలో ఏ విధంగా జరిగిందో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీ తో 16,437 ఉపాధ్యాయ పోస్టుల బత్తిని చేపట్టడం, పింఛన్లు ఒకేసారి 1000 పెంచి 4000 ఇవ్వడం ప్రతినెలా ఒకటో తారీకునే ఉద్యోగులకు జీతాలు పేదాల కోసం రాష్ట్రవ్యాప్తంగా కేవలం ఐదు రూపాయలతోనే ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు విజయవాడ నగరం వరదల్లో విలవిల లాడుతున్నప్పుడు పది రోజులపాటు బస్సులోనే ఉండి నిద్రాహారాలు మాని ప్రజలను ఓ తండ్రిలా కాపాడుకున్నారన్నారు. వైసిపి ఐదు సంవత్సరాల పాలనలో కూల్చివేతలు అణిచివేతలు కక్ష సాధింపులు తప్ప అభివృద్ధి సంక్షేమం ఎక్కడ జరగలేదని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలోని అభివృద్ధి సంక్షేమం అంటే ఏమిటో చేసి చూపించారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమేలి చిట్టి బాబు, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్, మాజీ జెడ్పి సైడ్ పర్సన్ వంజంగి కాంతమ్మ, శోభ శ్రీనివాస్, కొండపల్లి పిన్నయ్య, ఎంపిటిసి రామారావు,యువ నాయకులు సురేందర్ సచివాలయం సిబ్బంది, ఎన్డీఏ కూటమి కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

కష్టపడుతూ కాకుండా... ఇష్టపడి చదవాలి : ఎమ్మెల్యే మత్స్యలింగం

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే తల్లిదండ్రుల ఆశయం చదువు నేర్పిన గురువుల కు గౌరవం ఉంటుందని అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం స్థానిక కేజీబీవీ ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలకు సూచించారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం ఎమ్మెల్యే సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తున్న విద్యా బోధనపై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. తెలుగు సబ్జెక్టుపై విద్యార్థులతో చదివించారు. విద్యార్థులు సరిగా చదవకపోవడంతో వెనుకబడిన విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి వారి విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా తాగునీటిని అందించడానికి ఇబ్బంది కలుగుతుందని ఎమ్మెల్యే దృష్టికి ప్రిన్సిపల్ భవాని తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ ఏ ఈ కు ఎమ్మెల్యే ఫోన్ ద్వారా సంప్రదించి వెంటనే కేజీబీవీ పాఠశాలలో త్రీఫేస్ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఎటువంటి సమస్యలు ఉన్న తక్షణమే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన చెప్పారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యేకు పుష్పగుచ్చము అందిస్తూ దుస్సాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ కృష్ణకుమారి, సుజాత సిబ్బంది పాల్గొన్నారు.

మేడిది రాజేష్‌కు వివాహాలు చేయుటకు లైసెన్స్ : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : జిల్లాలోని అడ్డతీగల మండలం, భీముడు పాలెం గ్రామముకు చెందిన ఆంధ్ర ఎవాంజెలికల్ లూథరన్ చర్చ్ మేడిది రాజేష్, తండ్రి బాబ్జికి క్రిస్టియన్ పద్ధతిలో వివాహాలు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ఇండియన్ క్రిస్టియన్ మ్యారేజ్ యాక్ట్ 1872 ప్రకారం లైసెన్స్ మంజూర్ చేసిందని కలెక్టర్ ఎ.ఎస్.దినేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లైసెన్స్ ప్రకారం క్రిస్టియన్ వివాహాలు జరుపుటకు ప్రాధమికంగా మూడు సంవత్సరములు వరకు అనుమతి వుంది అన్నారు.

పిల్లిగొంది గ్రామానికి ప్రభుత్వ పాఠశాల మంజూరు చేయండి

వైస్ ఎంపీపీ ఆనందరావు

విశాలాంధ్ర- జీకే వీధి: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని పెదవలస గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పిల్లి గొంది గ్రామానికి ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని మంజూరు చేయాలని గూడెం కొత్త వీధి వైస్ ఎంపీపీ ఆనందరావు పెదవలస గ్రామపంచాయతీ సర్పంచ్ పాంగి కృష్ణారావు మీకోసం ప్రజా వేదికలో అల్లూరి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందించారు. శుక్రవారం పాడేరులో జరిగిన మీకోసం ప్రజా వేదికలో పెద్దవలస పంచాయతీ పిల్లి గొంది గ్రామంలో 38మంది పిల్లలు చదువుకుంటున్నా రని వారు గ్రామానికి సుదూరంగా ఉన్న సురవరం పాఠశాలకు వెళ్లి వస్తున్నారని ఆ పాఠశాల పిల్లి గొందికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉందని చెప్పారు. ఈ పాఠశాలకు వెళ్లాలంటే ఒక పెద్ద వాగు దాటి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని దీనివలన పిల్లలు ప్రమాద బారిన పడే పరిస్థితి ఉందని అధికారులు స్పందించి పిల్లిగుంది గ్రామానికి ప్రభుత్వ పాఠశాల మంజూరు చేయాలని వారు కోరారు. అలాగే అంగన్వాడీ కేంద్రానికి అంగన్వాడీ టీచర్ ను ఏర్పాటు చేయాలని వారు జిల్లా కలెక్టర్‌ను కోరారు.

చుట్టపుచూపు కోసం వెళ్తూ అనంతలోకాలకు...

కలెక్టర్ చొరవతో పోస్టుమార్టం

విశాలాంధ్ర-జి.మాడుగుల : మనమరాలను చుట్టము చూపుకు వెళ్తూ నిన్న కురిసిన భారీ వర్షాలకు బుడ్డిగెడ్డ వాగు దాటుతూ వరద ప్రవాహంలో కొర్ర కాంతమ్మ అనే మహిళ వాగులో కొట్టుకుపోయింది. వివరాల్లోకి వెళ్తే సోలభం పంచాయతీ బంగారు బుడ్డి గ్రామ నివాసి అయినా కొర్ర కాంతమ్మ వయ్యారి గరువు గ్రామంలో తన మనుమడు మండల ప్రజా పరిషత్ పాఠశాలలో చదువుతున్నారు అతన్ని చూడడానికి వెళ్తూ కాలుజారి వాగులో పడిపోవడంతో కుటుంబ సభ్యులు ఆవేదన. వ్యక్తం చేస్తున్నారు. కాంతమ్మ మనుమడను చూడడానికి వెళ్లిందని తెలియకపోవడంతో చుట్టుపక్కల గ్రామాలతో పాటు వాగు చుట్టుపక్కల వెతకడంతో బుడ్డిగెడ్డ వాగు సమీపంలో అమ్మ బాడీ దర్శనం ఇవ్వడంతో ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురై చుట్టుపక్కల ప్రజలను పిలిచి మా అమ్మ వాగులో కొట్టుకుపోయారని చెప్పి పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేశారు. దీనిపై జి మాడుగుల మండలం తెలుగుదేశం పార్టీ మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి లకే రామకృష్ణ ఫోను ద్వారా జిల్లా కలెక్టర్‌కి తెలియపరచడంతో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ వెనువెంటనే చొరవ తీసుకొని పోస్టుమార్టం చేయించారని కుటుంబ సభ్యులు అన్నారు. తల్లి మరణముతో కుటుంబ సభ్యుల్లో కన్నీరు మున్నేరయ్యారు విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ లకే బాలయ్య దొర, కొర్ర సోమేశ్ చిరంజీవి నాగేష్ గ్రామస్తులు తదితరులు సంఘటన స్థలానికి చేరుకొని పరామర్శించారు.

దక్షిణ భారత ఎంఎస్ఎంఈల వృద్ధికి యస్.బ్యాంక్ సహకారం

విశాలాంధ్ర-పాడేరు : భారత్‌లో ఆరో అతి పెద్ద ప్రైవేట్ రంగ బ్యాంక్, ఎంఎస్ఎంఈ బ్యాంకింగ్‌లో అగ్రగాముల్లో ఒకటైన యస్ బ్యాంక్, దక్షిణ భారతదేశంలోని సూక్ష్మ, చిన్న, మరియు మధ్యతరహా సంస్థల (ఎంఎస్ఎంఈ) వృద్ధి, నవీకరణకు తోడ్పాటు అందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యాన్ని సాధించే దిశగా పురోగమిస్తున్న భారత్‌కు ఆర్థికంగా ఊతమివ్వడంలో ఈ ప్రాంత ఎంఎస్ఎంఈలు, ముఖ్యంగా తమిళనాడు, కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాలకు చెందినవి ముందువరుసలో ఉంటున్నాయి. దేశ జీడీపీకి గణనీయంగా ఊతమందిస్తున్నాయి. తమిళనాడులో ఏకంగా 21.74 లక్షల ఎంఎస్ఎంఈలు ఉండగా, కర్ణాటకలోని బెంగళూరు టెక్ ఆధారిత వ్యాపారాలకు గ్లోబల్ హబ్‌గా కొనసాగుతోంది. ఇక కేరళలోని ఎంఎస్ఎంఈలు, సర్వీస్ మరియు తయారీ రంగాల్లో ముందుకెడుతున్నాయి. భారత ఎంఎస్ఎంఈ రంగం 8.5 శాతం శాతానికి మించిన సీ ఏ జీ ఆర్ తో వృద్ధి చెందుతుందనే అంచనాలు నెలకొన్నాయి.

వసతి గృహాల్లో ఆహార నాణ్యత లోపిస్తే చర్యలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-హుకుంపేట : వసతి గృహాల్లో ఆహార నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటామని అరుకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం అన్నా రు. శుక్రవారం మండల కేంద్రాంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల గిరిజన సంక్షేమ శాఖ వసతి గుహాల్లో ఆయన ఆకశ్మికంగా తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో వసతి గృహం పరిసరాలు పరిశీలిం చారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెను ప్రకారం భోజనాలు అందిస్తున్నారో లేదో విధ్యార్థులకు అడిగి తెలుసుకున్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతు వసతి గుహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. మెను అమలు కాకపోతే చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సొంత గ్రామం కొంతిలి అంగన్వాడి కేంద్రాంలో శుక్రవారం ఎమ్మెల్యే మత్యలింగం సందర్శించారు. అంగన్వాడి కేంద్రం శిధిల వ్యవస్థకు చేరడంతో రూ.5 లక్షలు అంగన్వాడి భవన నిర్మాణానికి మంజురు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు, సర్పంచ్ రేగం రమేష్.నాయకులు గండేరు చిన్న సత్యం తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించండి

ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం : మొక్కలను నాటిపర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు కృషిచేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను 15 రోజుల పాటు దిగ్విజయంగా నిర్వహించాలని ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర కోరారు. స్వచ్ఛత హి సేవాకార్యక్రమంలో భాగంగా గణేష్ నగర్ కాలనీలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. పరిసరాల శుభ్రత మొక్కలు నాటడం తదితర పనులు నిత్యం చేయడం వల్ల ఆరోగ్యకరమైన పరిసరాలు తయారవుతాయని ఎమ్మెల్యే అన్నారు. మొక్కలు పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, టీడిపి నాయకులు బార్నాలసీతారాం, కౌన్సిలర్స్ కోరాడ నారాయణరావు, బడే గౌరునాయుడు, జనసేన నాయకులు చందక అనిల్ ,మున్సిపల్ చైర్పర్సన్ గౌరీశ్వరి కమిషనర్ శ్రీనివాసరావు, తెదేపా, భాజపా, జనసేన నాయకులు, కార్యకర్తలు, పురపాలక సిబ్బంది,వార్డు సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమల పవిత్రతను కాపాడాలి... దోషులను శిక్షించాలి

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ డిమాండ్

విశాలాంధ్ర-కురుపాం : తిరుమల శ్రీవారి ఆలయం పవిత్రతను కాపాడేందుకు కూటమి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో తిరుమల శ్రీవారి ఆలయంలో జరిగిన అవినీతి అక్రమాల పై సమగ్రమైన దర్యాప్తు చేపట్టాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ డిమాండ్ చేశారు. అవినీతికి వైసీపీ పాలనలో తిరుమల లడ్డూ కల్తీ, దర్శనం టికెట్‌లు అన్ని అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన కోరారు. తిరుమలలో కల్తీ నెయ్యి వినియోగంపై స్పందించిన ఆయన శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. తిరుపతి లడ్డూకి ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రాముఖ్యత, గుర్తింపు ఉందన్నారు. అలాగే ఏటా కోట్లాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారని గుర్తు చేశారు. అయితే కోట్లాది భక్తులు తినే ఆహారం, మహా ప్రసాదమైన లడ్డూని కల్తీ చేయడం దైవాన్ని కూడా నిందించడమేనని విమర్శించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి, దేశ ఔన్నత్యాన్ని, హిందూ ధర్మంను కాపాడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

నేడు అన్న క్యాంటీన్ ప్రారంభం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మున్సిపాలిటీలో చర్చి వీధి జంక్షన్ వద్ద గల అన్న క్యాంటీన్ నేడు ప్రారంభి స్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కె శ్రీనివాస్ తెలిపారు. ఈ క్యాంటీన్ స్థానిక శాసన సభ్యులు బోనెల విజయచంద్ర చేతులమీదుగా శనివారం ఉదయం పదకొండు గంటల 30 నిమిషాలకు ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రారంభోత్సవానికి మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి హాజరవుతారన్నారు. కావున ఈ కార్యక్రమానికి పాలకవర్గ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది అందరూ హాజరుకావాలని కోరారు.

20 లీటర్ల నాటు సారాతో పట్టుబడ్డ వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-సీతంపేట : మండలం దిగువబుడగరాయి ప్రాంతంలో పోలీస్ బృందం దాడులు నిర్వహించగా ఈ దినం అనగా తే.20.09.2024 ది శుక్రవారం ఉదయం సుమారు 09.00 గంటల సమయంలో పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ తన సిబ్బందితో దిగువబుడగరాయిగ్రామ సందర్శనకు వెళ్ళిన సమయంలో సవర సుంబ్రు అనే వ్యక్తి 20 లీటర్ల నాటుసారాను తరలిస్తుండగా పట్టుబడ్డాడని సబ్ ఇన్స్పెక్టర్ జగదీష్ నాయుడు తెలిపారు. పట్టుబడ్డ వ్యక్తిని అరెస్ట్ చేసి, కేసు నమోదుచేసి, రిమాండ్‌కి తరలించినట్లు, సబ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

58 మద్యం బాటిళ్లు పట్టివేత

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని రామవరం గ్రామానికి చెందిన పెంట సత్యనారాయణ అక్రమంగా తరలిస్తున్న 58మద్యం బాటిళ్లను పట్టుకొని అతనిపై కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు. కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు.

విరాళాలు అందిస్తున్న టిడిపి నాయకులు

విశాలాంధ్ర-సీతానగరం : విజయవాడ వరద బాధితులకు ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర పిలుపుమేరకు మండలంలోని పలు పంచాయతీలకు చెందిన టిడిపి నాయకులు విరాళాలను ఎమ్మెల్యే విజయ్ చంద్రకు అందజేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం గుచ్చిమి గ్రామానికి చెందిన బూరాడ చిరంజీవి పదివేల రూపాయలను అందజేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పెంట సత్యం నాయుడు రౌతు వేణుగోపాలనాయుడు అరవింద కుమార్, వుడమల సూర్యనారాయణ, తెంటు రామారావు మంత్రాపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: గత ఐదు సంవత్సరాలనుండి విధులు నిర్వహించిన వాలంటీర్లకు న్యాయం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్ డిమాండ్ చేసారు. తహసీల్దార్ ఆఫీస్ ఆవరణలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, సింహచలం, వెంకట్ రామారావు వాలంటీర్ లతో కలిసి మీడియా తో మాట్లాడుతూ26 నుండి అక్టోబర్ 2 వరకు రాష్ట్రవ్యాప్తంగా శాంతియుతంగా నిర్వహిస్తున్న నిరసనలలో పార్వతీపురం మన్యం జిల్లాలో ఉన్న వాలంటీర్లందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. వచ్చే క్యాబినెట్ మీటింగ్ లో వాలంటీర్లకు న్యాయం చేసేవిధముగా ఆందోళనలో పాల్గొనాలని ఆయన అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి రెండు లక్షల అరవై వేల మంది వాలంటీర్లకు న్యాయం చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు గా కూటమి ప్రభుత్వం వాలంటీర్లను మోసం చేస్తుందని, లక్షలాదిమంది వాలంటీర్లు వారి భవిష్యత్తు అగమ్య గోచరంగా ఉందని తక్షణమే వలంటిర్ల కు న్యాయం చేయలని, వచ్చే క్యాబినెట్ సమావేశంలోపు వాలంటీర్లకు న్యాయం చేయకుంటే సీఎం క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆంధ్రప్రదేశ్ వాలంటీర్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేషన్ పిలిపునిచ్చిందన్నారు. క్యాబినెట్ సమావేశంలో వాలంటీర్ల సమస్యపై నిర్ణయం తీసుకోకుండా స్కిల్ సెన్సెక్స్ పేరుతో కాలయాపన చేస్తూ విధుల్లో కొనసాగుతున్నటువంటి వాలంటీర్ల పరిస్థితి నా గమ్య గోచరంగా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీ ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెండు లక్షల అరవై వేల మంది వాలంటీర్లకు త్వరితగతిన న్యాయం చేస్తూ విధివిధానాలు ప్రకటించాలని ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీ ప్రకారం పదివేల గౌరవ వేతనంతో పాటుగా ఎన్నికల్లో రాజకీయ ఒత్తిళ్ళ కారణంగా రాజీనామా చేసినటువంటి వాలంటీర్లను కూడా కనికరించి విధుల్లోకి కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా వాలంటీర్ల సమస్యల పరిష్కారం కోరుతూ సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు గాంధేయ మార్గంలో శాంతియుతంగావినూత్న రీతిలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని రానున్నటువంటి క్యాబినెట్ సమావేశంలో క్రిస్టల్ ప్రభుత్వం వాలంటీర్ల పై నిర్ణయం తీసుకొని పక్షంలో సీఎం క్యాంపు కార్యాలయానికి వాలంటీర్‌లు తమ సమస్యలను తెలియజేసేందుకు తరలిరావాలని ప్రకటనలో తెలిపారు.

పీసా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి : ఐటిడిఏ పీవో

విశాలాంధ్ర-సీతంపేట : మండలంలోరాజకీయ పార్టీలకు అతీతంగా పీసా ఎన్నికలు నిర్వహించాలని ఐటిడిఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం సీతంపేట మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటీసీలకు పీసా చట్టం, ఎన్నికల నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా పీవో మాట్లాడుతూ పంచాయతీలో ఏఅభివృద్ధి కార్యక్రమం నిర్వహించాలన్న పీసా గ్రామసభ తీర్మానం తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఎటువంటి ప్రచారాలు చేయకూడదని సూచించారు. ఎన్నికకు 1/3 కోరం సభ్యులు ఉండాలని అన్నారు. ఈ ఎన్నిక ద్వారా ఉపాధ్యక్షున్ని, సెక్రటరీలను ఎన్నుకోవాలని అన్నారు. గిరిజన అభ్యర్థులు మాత్రమే పోటీకి అర్హులని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పాలకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ మాట్లాడుతూ పీసా చట్టం ద్వారా మన హక్కులు మనం కాపాడుకోగలుగుతామని అన్నారు. పీసా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. పీసా చట్టాన్ని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకొంటామని అన్నారు. గ్రామ పంచాయతీలకు మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా పీసా ఎన్నికలు నిర్వహించాలన్నారు. సెప్టెంబర్ 24 నుండి అక్టోబరు 8 వరకు పీసా ఎన్నికలు నిర్వహించాలని, ఈ ఎన్నికల నిర్వహణకు పూర్తి సహకారం అందించాలని సర్పంచులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జి.చిన్నబాబు, ఎంపిడివో గీతాంజలి, తహసీల్దార్ పి.అప్పలరాజు, ఆటవీశాఖ డీటీ కుమారి, ఎంపీపీ, బిడ్డిక ఆదినారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల పాలనలో వెయ్యి అడుగులు ముందుకు వేశాం

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర-సాలూరు : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనలో వెయ్యి అడుగులు ముందుకు వేసిందని రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమం ,గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు.శుక్రవారం మామిడిపల్లి గ్రామంలో ఎంపిడిఓ గొల్లపల్లి పార్వతి ఆధ్వర్యంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమనకు ముఖ్య అతిధిగా మంత్రి సంధ్యారాణి హాజరయ్యారు.ముందుగా మంత్రి సంధ్యారాణికి గ్రామంలో మేళతాళాలు, కోలాటాల మధ్య పూలవర్షంతో గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రజావేదిక సభలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పరిపాలన అందిస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తూ 16437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి తొలి సంతకం చేశారన్నారు. పింఛన్లు ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి నాలుగువేల రూపాయలు ఇవ్వడంతోపాటు మూడునెలలు పెంచిన వెయ్యి రూపాయాలతో మొదటి నెల ఏడు వేల అందజేయుటం, దివ్యాంగుల పింఛన్ ఆరువేల రూపాయలు,దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి పదివేలు,పూర్తిగా కదలలేని స్థితిలో మంచానికే పరిమతమైన వారికి పదిహేను వేల రూపాయలు పింఛన్ అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.ఒకేరోజు 65.18 లక్షల మందికి 4408 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని చరిత్ర అన్నారు.పేదలకోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం ఐదు రూపాయలకే ఆకలితీర్చేందుకు 175 అన్న క్యాంటీన్ లను పునఃప్రారంభించామన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించామన్నారు. రాష్ట్రంలో కొత్తగా 400 రేషన్ డిపోలు ఏర్పాటు కానున్నాయన్నారు. అలాగే అమరావతి నిర్మాణానికి 15వేల కోట్లు, పోలవరం నిర్మాణానికి 12500 కోట్లను కేంద్రం మంజూరు చేసిందన్నారు. నియోజకవర్గంలో ప్రతీ మండలానికి 5 కోట్ల రూపాయలతో రోడ్లు నిర్మాణం చేపడతామన్నారు. జిల్లాలో రోడ్ల మరమ్మత్తులకు 12 కోట్ల రూపాయలను మంజూరు చేయించామన్నారు. 13350 గ్రామ పంచాయతీలలో ఒకేసారి గ్రామసభలు నిర్వహించి పంచాయతీలలో అభివృద్ధికి గాను 4050 కోట్ల రూపాయలు కేటాయించారన్నారు. గ్రామసభ గుర్తించిన ప్రతీ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. పేదల ఇండ్ల నిర్మాణానికి గ్రామాలలో మూడుసెంట్ల స్థలం, పట్టణంలో రెండు స్థలం కేటాయించడంతో పాటు రూ 4 లక్షలు మంజూరు చేస్తుందన్నారు. వరద విపత్తు సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి10 రోజులు బస్సులోనే ఉండి ప్రజలకు సహాయక చర్యలు అందించేవిధంగా స్వయంగా పర్యవేక్షించారన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలంచే గొప్ప పాలనదక్షకుడు చంద్రబాబు అని కొనియాడారు. జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ వందరోజుల పాలనలో ప్రభుత్వం సుపరిపాలన అందించిందన్నారు. సమర్థవంతంగా పింఛన్ల పంపిణీ చేపట్టామన్నారు. జిల్లాలో జీవనోపాదుల కల్పన, పర్యాటకరంగం అభివృద్ధి, వ్యవసాయం, పారిశ్రామిక రంగంలో అభివృద్ధి సాధించుటకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. పొలంబడి పిలుస్తోంది పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి మరియు జిల్లా అటవీ అధికారి జిపిపి ప్రసూన,మాజీ శాసనసభ్యులు ఆర్.పి.భంజ్‌దేవ్, మండల తెదేపా అధ్యక్షుడు ఆముదాల.పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించేలా ప్రోత్సహించాలి : ఏపీవో చిన్నబాబు

విశాలాంధ్ర-సీతంపేట : స్థానిక గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గస్థాయి క్రీడలు శుక్రవారం నిర్వహించారు. మూడు రోజులు పాటు అండర్ 14 అండర్ 17 క్రీడాకారులకు వివిధ రకాల క్రీడలు నిర్వహించగా అందులో గెలిచిన వారికి జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొనే విధంగా ఐటీడీఏ తరఫున ప్రోత్సహించడం జరుగుతుందని, అదేవిధంగా ప్రతిభ కనబరుస్తున్న క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా పీడీలు, పీఈటీలు కృషి చేయాలి అని ఐటీడీఏ ఏపీవో చినబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటిడబ్ల్యు ఓ మంగవేణి, ప్రధానోపాధ్యాయుడు చంద్రరావు, స్పోర్ట్స్ అధికారి జాకబ్ దయానంద్, పిడీలు విక్రమ్ అరుణ భాస్కర్, రమణమూర్తి, పాల్గొన్నారు.

ఘనంగా అన్న సమారాధన కార్యక్రమం

విశాలాంధ్ర-పాచిపెంట : మండల కేంద్రమైన పాచి పెంట ఎగువీధిలో శుక్రవారం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమానికి భక్తులు పోటెత్తారు. అన్న సమారాధన కార్యక్రమంపై ముందుగానే ప్రచారం చేయటంతో అధిక సంఖ్యలో భక్తులు వచ్చి గణనాయకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కమిటీ సభ్యులు అన్న సమారాధన కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టారు. అన్న సమారాధన కార్యక్రమానికి కార్యక్రమానికి మండల కేంద్రంలో నుండే కాకుండా మండలంలో గల పలు గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించిన నిర్వాహక కమిటీ సభ్యులకు పలువురు అభినందనలు తెలిపారు. అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని వారి సేవలను భక్తులకు అందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులకు కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.

విజయవంతమైన కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-కురుపాం : యస్ సొసైటీ సహకారంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి విజయనగరం చైర్మెన్ గోవింద్ హరి వారి ఆధ్వర్యంలో కురుపాంమండలంమూలిగూడ జంక్షన్ ఆవరణలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం అయింది. కంటి వైద్య శిబిరానికి వచ్చిన 120 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 46 మందిని శస్త్ర చికిత్స అవసరమని గుర్తించారు. వీరిని విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రి కి తరలించారు. వీరికి శస్త్ర చికిత్స పూర్తి చేసి తగిన మందులు కళ్లద్దాలు ఉచితంగా ఇచ్చి మూడు రోజుల తర్వాత తిరిగి స్వస్థలాలకు తెచ్చి దిగబెట్టటం జరుగుతుందని పుష్ప గిరి సి ఎస్ ఆర్ మేనేజర్ రమాదేవి అన్నారు. తరువాత కూడా ఫాలో అప్. ట్రీట్మెంట్ కూడా నిర్వహిస్తామని అన్నారు ఇక్కడ కంటి వైద్య శిబిరం ఏర్పాటుకు సహకరించిన యస్ సొసైటీ వారికి స్థానిక బీయాల వలస పంచాయితీ సర్పంచ్ పువ్వుల అజ్జరీ, మాజీ సర్పంచ్ పట్టి మరియు స్థానిక యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోవు రోజులలో మారుమూల గిరిజన గ్రామాల్లో మరిన్ని శిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో యస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్, పుష్పగిరి ఆసుపత్రి వైద్యులు వెంకటేష్, లిఖిత, బిజినెస్ డెవలప్మెంట్ హెడ్ భీమ శంకర్, కో ఆర్డినేటర్ సత్య నారాయణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో 14 మందికి కంటి ఆపరేషన్లకు 'పుష్కగిరి'కి తరలింపు

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రి నుండి వచ్చిన వైద్య సిబ్బంది గుమ్మలక్ష్మీపురంలో పలువురకు కంటి పరీక్షలు నిర్వహించి వారిలో 14 మందిని కంటి ఆపరేషన్ల కోసం రిఫర్ చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం వారందరిని పుష్పగిరి ఆసుపత్రి సిబ్బంది వారి వాహనంలో విజయనగరం తరలించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి.గౌరీ శంకర్రావు, ఉప సర్పంచ్ కిషోర్, పెన్షనర్ల సంఘం గౌరవ అధ్యక్షులు అధ్యక్షులు బగ్గం బాబ్జి ప్రసాద్, గుడ్ల హరిప్రసాద్, వర్తక సంఘం ఉపాధ్యక్షులు కార్యదర్శి అత్తిలి శ్రీను, దొరబాబు, మాజీ సర్పంచ్ పి.ప్రేమనంద్, హై స్కూల్ రిటైర్డ్ ఉపాధ్యాయులు సీతన్న మాస్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విజయనగరం పుష్పగిరి ఆసుపత్రి వైద్యులు ఏజెన్సీ ప్రాంత ప్రజలకు చక్కని సేవలు అందిస్తున్నారని అభినందించారు. ఈ సందర్భంగా పేషెంట్లకు బిస్కెట్ ప్యాకెట్లు మరియు వాటర్ బాటిళ్లను అందజేశారు.

నియోజకవర్గాలకు ప్రత్యేక అధికారులు

విశాలాంధ్ర-పార్వతీపురం : ప్రభుత్వం కొత్తగా ఏర్పాటుచేసిన "ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం" పర్యవేక్షణకు నాలుగు నియోజకవర్గాలకు నలుగురు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. పార్వతీపురం నియోజక వర్గంకు జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, సాలూరుకు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, పాలకొండకు పాలకొండ సబ్ కలెక్టర్ ఎస్ యశ్వంత్ కుమార్ రెడ్డి, కురుపాంకు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావును నియమించినట్లు తెలిపారు.

నిరుద్యోగ వేద పండితుల నుండి దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: వేద విద్యను అభ్యసించిన నిరుద్యోగ వేద పండితులకు నిరుద్యోగ భృతి కల్పించుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు దేవదాయ ధర్మదాయ శాఖ సహాయ కమీషనరు శ్రీమతి కె.ఎల్. సుధారాణి తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 26వ తేదీ లోగా సమర్పించాలని ఆమె తెలిపారు. రాష్ట్రములో వేద విద్యను అభ్యసించిన నిరుద్యోగులకు నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి కల్పించుటకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. దేవదాయ ధర్మదాయ శాఖ కమీషనరు ఈ మేరకు నిరుద్యోగ వేద పండితుల నుండి దరఖాస్తులు స్వీకరించవలసినదిగా ఆదేశించారని ఆమె చెప్పారు. జిల్లాలో వేద విద్యను అభ్యసించి నిరుద్యోగులగా ఉన్న అభ్యర్థులు భృతిని పొందుటకు వేద విద్య (క్రమాంతం ఆపై కోర్సులు చదివిన వారు) సర్టిఫికెట్ల నఖలు, ఆధార్ నఖలు, ఏ విధమైన ఉద్యోగము చేయుట లేదని తెలియజేస్తూ స్వీయ ధ్రువ పత్రంతో దరఖాస్తులను జిల్లా దేవదాయ శాఖ అధికారి, దేవదాయ ధర్మదాయ శాఖ, పార్వతీపురం మన్యం వారి కార్యాలయానికి ఈ నెల 26వ తేదీ లోగా సమర్పించాలని సుధారాణి తెలిపారు.

పేదలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుంది : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : సంక్షోభంలోనూ సంక్షేమం అందించి పేదలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని ఎమ్మెల్యే విజయ చంద్ర అన్నారు. మండలంలోని ములగ గ్రామం లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని కలిసి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర పరిస్థితులు వారికి వివరించారు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు అయిన సందర్భముగా అందరిని కలుసుకొని కష్టసుఖాలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎవరు అధైర్యపడాల్సిన అవసరం లేదని సంక్షోభంలోనూ అనేక సంక్షేమ పథకాల అమలు చేసి ప్రజలకు అండగా చంద్రబాబునాయుడు నిలిచారని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రివర్యులు అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో చాలా మేర తాగునీరు ఉండేది కాదని చంద్రబాబు నాయుడు అప్పట్లో గిరిజన ప్రాంతాలకు తాగునీరు సౌకర్యం కల్పించారని కిలారి శ్రావణ్‌కుమార్ అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమములో పాల్గొన్న ప్రజలను కలిసి వారి కష్టకాలు అడిగి తెలుసుకున్నారు గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు పాలన రాష్ట్ర అభివృద్ధి ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో తీసుకుంటూ నిర్ణయాలు 100 రోజుల్లో సాధించిన అభివృద్ధి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, అధికారులు, టిడిపి, జనసేన, బిజెపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవీపట్నం నూతన ఎస్సైగా షరీఫ్ బాధ్యతలు

విశాలాంధ్ర-దేవీపట్నం : దేవీపట్నం పోలీస్‌స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా కే.షరీఫ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం, తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. యువత అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో ఏజెన్సీలో గంగవరం, జడ్డంగి, స్టేషన్లో పనిచేశానని ఏజెన్సీ పట్ల పూర్తి అవగాహన ఉందని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలుపుతూ ఘన స్వాగతం పలికారు.

పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత



విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అది అందరి బాధ్యతని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే విజయ్‌చంద్ర కోరారు. స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా ప్రారంభమైన స్వచ్ఛత కార్యక్రమం గాంధీ జయంతి వరకు కొనసాగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని గణేష్ నగర్ కాలనీలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. పరిసరాల శుభ్రత మొక్కలు నాటడం తదితర పనులు నిత్యం చేయడం వల్ల ఆరోగ్యకరమైన పరిసరాలు తయారు అవుతాయని ఎమ్మెల్యే అన్నారు. మొక్కలు పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు బార్నాలసీతారాం, కౌన్సిలర్స్ కోరాడ నారాయణరావు, బడే గౌరు నాయుడు, జనసేన నాయకులు చందక అనిల్ ,మున్సిపల్ చైర్పర్సన్ గౌరీశ్వరి కమిషనర్ శ్రీనివాసరావు, తెదేపా, భాజపా, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయతీలో డి పట్టాలపై క్షేత్రస్థాయి పరిశీలన

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : మండల కేంద్రమైనటువంటి గుమ్మలక్ష్మీపురం గ్రామ పంచాయతీలో క్షేత్రస్థాయి పరిశీలన తహసిల్దారు పర్యవేక్షణలో జరిగింది. 2003 ముందు ఇచ్చినటువంటి డి పట్టాలకు సంబంధించి ఫ్రీ ఓల్డ్ అసైన్మెంట్ పట్టాదారులకు మండల రెవెన్యూ తహసిల్దార్ నీలాపు అప్పారావు వారు ఫీల్డ్ విజిట్ చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు స్థానిక సర్పంచ్ బొత్తాడ, వీఆర్ఓ హరికృష్ణ, సర్వేయర్ తేజవతి మరియు గుమ్మలక్ష్మీపురం రైతులు హాజరయ్యారు.

విపత్తు సమయంలో సీఎం చంద్రబాబు పరిపాలన అమోఘం

రజక చైతన్య సేవా సంఘం జిల్లా అధ్యక్షులు సింహాచలం

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నిజంగా ఒక విజనరని, విపత్తులలో ఆయన ప్రజలకు అందిస్తున్న సేవలు అమోఘమని రజక చైతన్య సేవా సంఘం జిల్లా అధ్యక్షులు ఏలూరు సింహాచలం అన్నారు. ఈనెల 18, 19 తేదీలలో ఆయన విజయవాడలోని ఆపదలోఉన్న 50 రజకకుటుంబాలకు బట్టలు, నిత్యావసర వస్తువులు, బియ్యం పంపిణీచేసినట్లు తెలిపారు. శుక్రవారం తనస్వగ్రామం చినమేరంగిలో మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ దీపావళినుండి తెల్ల కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామనడం హర్షించదగ్గ విషయం అన్నారు. అలాగే బీసీలకు 33 శాతం రిజర్వేషన్ నిర్ణయించి కేంద్రానికి పంపడం చాలా ఆనందదాయకమన్నారు. విజయవాడలో జరిగిన ఘోర విపత్తులో నీటిలో రాత్రి, పగలు తేడాలేకుండా తిరుగుతూ ప్రజలకు ఏమి కావాలలో అవి సమకూర్చిన గొప్ప విజనరన్నారు. వందరోజుల పరిపాలనలో ఆయన సాధించిన విజయాలు అభినందనీయమన్నారు.

ఇంటింటికి 'మంచి ప్రభుత్వం' కరపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-కురుపాం : రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఎంపీడీవో ఎస్.అప్పారావు ఆధ్వర్యంలో లాంచనంగా ప్రారంభించారు. శుక్రవారం స్థానిక మంతినివలసలో ఎంపీడీవో ఎస్ అప్పారావు, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం హయాంలో వందరోజులు ప్రగతి కరపత్రాలు పంపిణీ చేసి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కలిసెట్టి వెంకట కొండయ్య ఇంటింటికి వెళ్లి వంద రోజులు ప్రభుత్వ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు.. తెలుగుదేశం పార్టీ నాయకులు చిలకల పిల్లి వెంకటరావు, బలగరామకృష్ణ,,కర్రి శ్రీనివాస్,పల్లిసురేష్ గౌరి శంకర్, బొత్స ప్రకాష్, వెంకటరావు, త్రిపుర నాథ్, పండా సుకేష్, తదితరులు పాల్గొన్నారు.

పాప పలకరింపుకు పులకించిన జమాల్ ఖాన్

చిన్న సైకిల్ చిన్నారికి బహుమతిగా అందజేత...

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : తాతయ్య... తాతయ్య అంటూ పలుమార్లు ఆప్యాయంగా పిలిచిన చిన్నారి మాటలకు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ చిన్నారి కోరిక మేరకు భద్రాచలం నుండి సైకిల్ ను కొని తన స్వంత కారులో పెట్టుకొని మండలంలోని ఒడ్డుగూడెం గ్రామానికి చేరుకుని చిన్నారిని ముద్దాడి చిన్న సైకిల్ ను చిన్నారికి బహుమతిగా అందజేశారు. తాతయ్య... అనే పిలుపుతో పులకించినజమాల్ ఖాన్ చిన్నారి ముద్దులొలికే మాటలకు ఆకర్షితుడై ప్రేమతో సైకిల్ను కానుకగా అందజేయడం పట్ల వడ్డెగూడెం గ్రామస్తులు జమాల్ ఖాన్ మంచి మనసు ను కొనియాడారు. చిన్నారి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ తమ పిల్లల కోరికను తీర్చిన నందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ముత్యాల రామారావు ,సరఫరాజ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

అన్నిగ్రామపంచాయతీల్లో 'ఇదిమంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర-సీతానగరం : ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు గడిచిన సందర్భంగా శుక్రవారం నాడు మండలంలోని 21 సచివాలయాల పరిధిలోని 35 గ్రామపంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం అందజేసిన గోడపత్రికలను ఆయా గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, సచివాలయసిబ్బంది, పంచాయతీ సిబ్బంది దగ్గరుండి అంటించి, ఈ కార్యక్రమం ఆవశ్యకతను వివరించారు. వందరోజుల్లోనే ప్రభుత్వం 100 కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించడం జరిగిందన్నారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే విజయచంద్ర సూచనల మేరకు చేపట్టడం జరిగిందని మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పెంట సత్యంనాయుడు,రౌతు వేణుగోపాల నాయుడులు తెలిపారు. ఆరు రోజులపాటు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఇదిలా ఉండగా మండలంలోని 21 గ్రామ సచివాలయాలకు 21 మంది మండల స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు ఎంపీడీవో తెలిపారు. శుక్రవారం నాడు ప్రత్యేక అధికారులు కూడా పర్యవేక్షణ చేశారని ఆయన తెలిపారు. పలుగ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు, సర్పంచులు సాల హరగోపాల్, పెంట సత్యంనాయుడు, రౌతు వేణుగోపాలనాయుడు, జొన్నాడతేరేజమ్మ గరికయ్య, కంకణాలపల్లి అరవింద్ కుమార్, బుడితి శ్రీనివాసరావు, సబ్బాన శ్రీనివాసరావు, ఇజ్జాడ రాంబాబు, తెంటు వెంకట అప్పలనాయుడు, ఉడమల సూర్యనారాయణ, ఏగిరెడ్డిభాస్కరరావు, రెడ్డి సింహాచలంనాయుడు, సోమిరెడ్డి రమేష్, నాగభూషణరావు, వంజరాపుగుంప స్వామి నాయుడు, మూడడ్ల వెంకటనాయుడు, వాకాడ పారినాయుడు, బలగ శ్రీనివాసరావు,, గాజాపు తాతబాబు,మంగమ్మ, బర్ల వెంకటరమణ, గొట్టాపు మంగమ్మఅప్పారావు, తెంటు రామారావు, మరడాన గౌరునాయుడు, తేలుచంద్రశేఖర్, పెంట సురేష్, తేలుతిరుపతి, బొన్నాడ సత్యనారాయణ, సబ్బాన జగన్నాథం, మర్రాపు శంకరరావు, నీరస చంద్రశేఖరరావు జ్యోతి,కళ్యాణ బలరాం, పూడి శ్రీరాములునాయుడు, పరిసినాయుడు,యాళ్ల రామినాయుడు, కండ్యాన రవీంద్రనాయుడు, బలగ ధనంజయనాయుడు, బూరాడ చిరంజీవి, బొమ్మినాయినిలక్ష్మణరావు, బోను శ్రీనివాసరావు, చింతాడ సత్యనారాయణ, మీసాల వెంకటరమణ, సూరిబాబు, ఎన్.సతీష్,సాయి, జక్కుపకీరు నాయుడు, మర్రాపు సత్యనారాయణ, తాన్న సత్యనారాయణ బొంగు సురేష్,మర్రాపు యోగేశ్వర రావు, తాన్న గుంపస్వామి, గుప్తాపట్నాయక్, కర్రి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత హి సేవలో మొక్కలునాటిన ప్రజాప్రతినిధులు, విద్యార్థులు

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని 35 గ్రామపంచాయతీలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం కొనసాగుతుంది. నాలుగవ రోజు శుక్రవారంనాడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్లాంట్ ఫర్ మదర్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లోనూ బహిరంగ ప్రదేశాల్లో చేపట్టడం జరిగింది. చెత్త కుప్పలను గుర్తించిన పంచాయతీ సిబ్బంది వాటిని చెత్త సంపద కేంద్రాలకు తరలించే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. దీంతో పాటు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందికి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం జరిగింది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమంలోహెచ్ ఎం ఇళ్లా ప్రసన్న లక్ష్మి,సర్పంచ్ తేరేజమ్మ, ఉపసర్పంచ్ అరవింద్ కుమార్, గ్రామపెద్దలు సాల హరగోపాల్, బుడితి శ్రీనివాసరావు, సబ్బానశ్రీనివాసరావు , సెక్రటరీలు రమేష్, సుధారాణి, ఫీల్డ్ అసిస్టెంట్ అప్పలనాయుడు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని 35 గ్రామ పంచాయతీల్లో శుక్రవారం చేపట్టిన ఈమూడు కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా గ్రామపంచాయతీ అధికారి రామచంద్రరావు ఆదేశాలమేరకు నిర్నీత కాలంలోనే అప్లోడ్ చేయడం జరిగిందని పంచాయతీ కార్యదర్శులు తెలిపారు.

మొండెంఖల్‌లో ఘనంగా విశ్వకర్మ అనుపోత్సవం

విశాలాంధ్ర-కురుపాం : మండలంలోని మొండెం ఖల్ లో ఏర్పాటు చేసిన విశ్వకర్మ జయంతి వేడుకలు గత మూడు రోజులుగా భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు . కురుపాం, గుమ్మ లక్ష్మి పురం పరిశర విశ్వబ్రాహ్మణులు మొక్కు తీర్చుకున్నారు. అనంతరం శుక్రవారం సాయంత్రం మేళతాళాలతో, మహిళలు కోలాటం మధ్య తిరువీధి నిర్వహించి ఘనంగా అనుపోత్సవం చేపట్టారు. మాజీ జడ్పీ కోఆప్షన్ మెంబర్ రంజిత్ కుమార్ నాయకో, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

ప్రజా అవసరాలపై పరిపూర్ణ ఆలోచనతో పనిచేస్తున్న ప్రభుత్వం ఎన్డీఏ

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో తహసిల్దార్ రామకృష్ణ

విశాలాంధ్ర-చింతపల్లి : అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే ప్రజావసరాలపై పరిపూర్ణ ఆలోచనతో ముందుకు వెళ్తున్న ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వం అని స్థానిక తహసిల్దార్ రామకృష్ణ అన్నారు. ఎన్డీఏ కూటమిలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని మండలంలోని పెదబరడ పంచాయితీ మడిగుంట గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ పంచాయతీ సర్పంచ్ సమిడి గోపాల్, ఎంపీటీసీ సభ్యుడు పొట్టిక లోవరాజు, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్లి సీతారాం, ఈవోపీఆర్డి శ్రీనివాసరావు లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజా అవసరాలైన నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీలో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి కృషి చేయడంతో పాటు, సామాజిక పింఛను సొమ్ము రూ,1000 పెంచి 4000 రూపాయలు చొప్పున అందించడం. ఉద్యోగులకు ప్రతినెలా ఒకటో తేదీన వేతనాలు అందించడం, అన్నదాతలకు రూ.1,674.47 కోట్లు, స్థానిక సంస్థలకు రూ.1452 కోట్లు అందజేత, పేదల ఆకలి తీర్చేందుకు రూ.5 కే అన్న క్యాంటీన్లలో భోజనం, భూ హక్కు చట్టం రద్దు, విజయవాడ ప్రాంతం ముంపుకి గురైనప్పుడు చంద్రబాబు నాయుడు బస్సులో బస చేసి ప్రతి ఒక్కరికి భోజనాలు, కనీస మౌలిక సదుపాయాలు అందే విధంగా చూడటం, అవే కాకుండా డ్రోన్లతో భోజనాలు, నిత్యవసర సరుకులు అందజేయడం వంటి మంచి కార్యక్రమాలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అనంతరం మడిగుంటలో త్రాగునీటి సమస్య ఉందని గ్రామస్తులు చెప్పగా, త్రాగునీరు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అట్టి విధంగానే గ్రామంలో అంగన్వాడి భవనం కావాలన్నారు. దానికి కూడా సంబంధిత అధికారులతో మాట్లాడి అంగన్వాడి కేంద్రం ఏర్పాటు అయ్యే విధంగా చూస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో సిబ్బందికి గ్రీవెన్స్ డే నిర్వహణ

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతను ఇస్తూ వారి సమస్యల పరిష్కారం కొరకు జిల్లా ఎస్పీ ఎస్ వి మాధవ్ రెడ్డి శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ వెల్ఫేర్ డేను నిర్వహించారు. పోలీస్ గ్రీవెన్స్ డేలో భాగంగా జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది వారియొక్క సమస్యల గురించి (ట్రాన్స్ఫర్స్, రిక్వెస్టు, మెడికల్ సమస్యలు) జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. అర్జీలను స్వయంగా స్వీకరించి, సమగ్రంగావిని, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదులపై సంబంధిత జిల్లా పోలీస్ కార్యాలయ (డిపిఓ) అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి పరిష్కారంకు అవకాశం వున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

అర్తాంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

విశాలాంధ్ర-కొమరాడ : కూటమి ప్రభుత్వం ఏర్పడిన వందరోజులకు ప్రభుత్వం అందజేసిన మంచి కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయాలని జాతీయ ఉపాధి హామీ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ రామచంద్ర రావు అన్నారు. శుక్రవారం అర్తాం గ్రామం లో స్థానిక సర్పంచ్ గాజుల శ్రీనివాస రావు అధ్యక్షతన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు తెలుగుదేశం పార్టీ,-బీజేపీ, జనసేనల ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులు అయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని అన్నారు. ఈ 100 రోజులు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందించడం జరిగినది. అని ప్రజలు కు వివరించి, రాబోయే రోజులలో ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు దిశగా ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు వివరించడం జరుగుతుందని తెలిపారు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి తెలియచేయాలని కోరారు. అలాగే భవిష్యత్తులో కూడా మ్యానిఫెస్టోలో తెలియజేసిన అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం 100 రోజులు అందించిన సంక్షేమ పాలన అభివృద్ధి చూసి ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక లోటులో ఉన్నప్పటికీ ఉద్యోగులకు ఒకటో తేదీ నాటికి జీతాల చెల్లించి సంక్షేమ పథకాలు అందజేస్తూ ఇంకొక వైపు రాష్ట్ర అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర ప్రజలంతా రుణపడి ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ కన్వీనర్ శేఖర్ పాత్రుడు అరకు పార్లమెంట్ రైతు అధ్యక్షులు దేవ కోటి వెంకట నాయుడు సంగిరెడ్డి మధుసూదన రావు ఎంపీడీవో ఎం మల్లికార్జునరావు మండల వ్యవసాయ అధికారి పి శంకర్ రావు ఏపీవో బాలకృష్ణ గృహ నిర్మాణశాఖ డి రాములు కూటమి నాయకులు ద్వారపురెడ్డి సురేష్ కాల్ శెట్టి శ్రీనివాసరావు పడాల హరి ఎం తిరుపతరావు మరిచర్ల సింహాచలం గొట్టాపు తిన్నాదా బొంగు భానోజీ బత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

జిల్లా ఎస్పీను కలిసిన పాలకొండ డిఎస్పీ

విశాలాంధ్ర-పార్వతీపురం : పాలకొండ సబ్ డివిజన్ డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎం. రాంబాబు శుక్రవారం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. సబ్‌డివిజన్ పరిధిలో శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతంగా కలగకుండా చర్యలు చేపట్టాలని, గంజాయి నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టి విరివిగా వాహన తనిఖీలు నిర్వహించాలని, మాదక ద్రవ్యాలకు యువత ఆకర్షితులు కాకుండా కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టి, విద్యార్థులను చైతన్యపర్చి, వాటికి దూరంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలకు సైబర్ క్రైమ్ గురించి అవగాహనా కల్పించాలని ఆదేశించారు. ఒరిస్సా రాష్ట్ర సరిహద్దు వద్ద నిఘా పెట్టి అక్రమ రవాణాను నిలువరించాలని తెలియజేశారు.

నిర్జీవ తాబేళ్ల స్వాధీనం

పోక్స్ పేట రేంజ్ ఆఫీసర్ కరుణాకర్

విశాలాంధ్ర-గంగవరం : గంగవరం గ్రామ శివారులో గుర్తుతెలియని వ్యక్తులు వదిలి వెళ్ళిన 64 నిర్జీవ తాబేలు, 7 సజీవ తాబేలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఫోక్స్‌పేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం కరుణాకర్ తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. రామచంద్రపురం నుండి తాబేళ్లను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో ఫోక్స్‌పేట ఫారెస్ట్, పోలీస్ చెక్‌పోస్ట్ వద్ద నిఘ పెంచడంతో తాబేలు తరలిస్తున్న వాహనాలను గంగవరం వైపు మళ్లించడంతో అదే రూటులో ఫోక్స్ పేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కరుణాకర్ మాటువేసిన నేపథ్యంలో దిక్కుతోచని వాహనదారులు తాబేలుతో ఉన్న సంచులను గంగవరం గ్రామ శివారులో గల పోతురాజు బాబు వాగు సమీపంలో వదిలి వెళ్లారు. స్థానికుల సమాచారం మేరకు గురువారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కరుణాకర్, సిబ్బంది సంఘటనా స్థలాన్ని పరిశీలించిన 64 నిర్జీవ తాబేలు, 7 సజీవ తాబేలను గుర్తించడం జరిగిందన్నారు. అటవీ శాఖ డిఎఫ్ఓ భవిత ఆదేశాల మేరకు సబ్ డీఎఫ్ఓ శ్రీరామారావు ఆధ్వర్యంలో తాహసిల్దార్ శ్రీనివాసరావు పర్యవేక్షణ లో నిర్జీవ తాబేలకు దహన సంస్కారాలు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే సజీవంగా ఉన్న ఏడు తాబేళ్లను సురక్షిత నీటిలో వదిలివేయడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు కుంజం వెంకటేశ్వర్లు దొర, సర్పంచ్ మడకం వెంకటరమణ, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నూకరాజు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ జగదీష్, పద్మ ,మనోహర్ తదితరున్నారు.

వసతి గ్రహాలకు సరుకులు సప్లైకు జీసీసీ టెండర్లు

విశాలాంధ్ర-సీతంపేట : ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, పోస్ట్ మెట్రిక్ వసతిగృహాలకు శుక్రవారం ఐటిడిఎ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో టెండర్లను నిర్వహించారు. మొత్తం 31 వస్తువులకు టెండర్లు నిర్వహించారు. నాణ్యమైన సరుకులను వసతి గృహాలు సప్లై చేయాలని ప్రాజెక్ట్ అధికారి టెండర్దారులకు ఆదేశించారు. సరుకులు సప్లై చేసిన టెండర్ దారులు ఎటువంటి అక్రమాలకు పాల్పడిన క్రిమినల్ చర్యలు తీసుకుంటామని పిఓ తెలిపారు. ఈ టెండర్ల నిర్వహణలో 11 మంది టెండర్ దారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ అన్నదొర, జీసీసీ డీఎం సంధ్యారాణి, ఏటీడబ్ల్యువో మంగవేణి, కృష్ణవేణి, జీసీసీ మేనేజర్ దాసరి కృష్ణ, నర్సింహులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

21 నుండి సిపిఐ(మావోయిస్టు) వార్షికోత్సవాలు

విశాలాంధ్ర-చింతూరు : భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) జేయండబ్ల్యూపి సిపీఐ (మావోయిస్టు) 20వ వార్షికోత్సవాలను సెప్టెంబర్ 21 నుండి అక్టోబర్ 20 వరకు డివిజన్ వ్యాప్తంగా విప్లవోత్సంతో జరుపుకోండని కార్యదర్శి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పార్టీని నిర్మూలించే లక్ష్యంతో నడుస్తున్న ఆపరేషన్ కగార్ దాడిని ఓడించండని, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఏర్పడి సెప్టెంబర్ 2024 వరకు 20 సంవత్సరాలు కావస్తున్నది. ఈ రెండు దశాబ్దాల కాలంలో శత్రువు తలపెడుతున్న క్రూరమైన దాడులలో కష్ట, నష్టాలకు ఎదుర్కొని పీడిత ప్రజల విముక్తి కోసం ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేసి ఎన్నో విజయాలు సాధించారు. ఈ దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం ప్రజా యుద్ధ రంగంలో విరోచితంగా పోరాడుతున్న పి ఎల్ జి ఎ కమాండర్ లకు ,పార్టీ శ్రేణులకు ,యోధులకు ,జైల్లో మొక్కవోని దీక్షతో పోరాడుతున్న సహచరులకు,విప్లవ ప్రజానీకానికి, ప్రజాస్వామికవాదులకు, ప్రగతిశీలురకు డివిజన్ కమిటీ విప్లవాభివందనాలు తెలియజేస్తున్నది. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)20 వ స్థాపనా దినోత్సవాన్ని సెప్టెంబర్ 21 నుండి అక్టోబర్ 20 వరకు గ్రామాల్లో, పట్టణాల్లో , వీదుల్లో ప్రజా మీటింగ్ లు ,పాటలు,నాటికలు,నృత్యాల ద్వారా ప్రజలను చైతన్య పరుచండి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు ఐక్యమయి పోరాడుతూ పార్టీని, విప్లవోద్యమాన్ని కాపాడుకుందాం. ఈ రెండు దశాబ్దాలలో తెలంగాణా లో మావోయిస్టు పార్టీ శత్రువు యొక్క క్రరమైన అణిచివేతను ఎదుర్కొంటూ తీవ్రమైన నష్టాలను చవిచూస్తూ మన లక్ష్యాన్ని చేరుకోవడానికి రాజకీయ ఉద్యమాలు చేపట్టిఅహర్నిశలు కృషి చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామ్రాజ్యవాదులతో చేసుకున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొడుతూ ఉద్యమాలు చేపట్టింది.ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలను చేపట్టింది.పౌరహక్కుల హననానికి,రాజ్యం హింసకు వ్యతిరేకంగా ఉద్యమాలను చేసింది.కార్పోరేట్ల అనుకూల ప్రాజెక్టులు, మైనింగ్‌లు హరిత హారం, అభయారణ్యం,పోడు భూముల జప్తుకు, ఆదివాసీల స్వయం ప్రతిపత్తి కోసం ప్రజా ఉద్యమాలకు ,కార్మిక,రైతులు, నిరుద్యోగుల, విద్యార్థుల, మహిళల సమస్య కు నాయకత్వం వహించింది. కాంగ్రెస్ పార్టీమావోయిస్టు పార్టీని ,విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో ఎల్ఐసి వ్యూహాన్ని ఒక పథకం ప్రకారం అమలు చేస్తూనే గ్రీన్ హంట్ దాడులను కొనసాగించింది.బిజెపి 2047 వరకు బ్రాహ్మణీయ హిందుత్వ రాజ్యాన్ని నిర్మించే లక్ష్యంతో,సమాదాన్, సూరజ్ కుండ్ వ్యూహాత్మక పథకం ఆపరేషన్ కగార్ పేరుతో వేలాది అర్థ సైనిక బలగాలను దించి దాడులను చేసింది.ఈ రెండు దశాబ్దాల్లో రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన దాడుల్లో చాలా మందిని హత్య చేసింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కగార్ దాడిలో కా.సాగర్ ,కా.మణిరాం,కా..లక్ష్మన్,కా.విజేందర్ ను పొట్టన పెట్టుకున్నారు. తెలంగాణ ఉద్యమాన్ని పునర్మించడం కోసం దీర్ఘకాలిక ప్రజా యుద్ధంలో తమ నులివెచ్చని రక్తాన్ని దారపోసినారు. అమరుల నడిచిన బాట మరింత ఎరుపెక్కింది.అమర వీరులు ఆదర్శాలు, కమ్యూనిస్టు విలువలు మనందరికి స్ఫూర్తినిస్తాయన్నారు. అమరులు కన్న కలలను నిజం చేయడానికి మనమంతా ప్రతినాబూనుదాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీని నిర్మూలించే విప్లవ ప్రతిఘాతుక పథకాన్ని ఓడించడానికి అన్ని వర్గాల ప్రజలు ఐక్య ఉద్యమాలు చేపట్టాలి. రాజ్యహింసకు వ్యతిరేకంగా పోరాడండి.పౌర ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాడండి.సామ్రాజ్యవాద,దళారి నిరంకుశ బూర్జువా, భూస్వామ్య వ్యతిరేక ఉద్యమాలలో భాగస్వామ్యం కండి. బ్రాహ్మణీయ హిందుత్వ పాసిజానికి వ్యతిరేకంగా లౌకిక, ప్రజాస్వామిక శక్తులన్ని ఐక్యం కావాలని పిలుపు నిచ్చారు.

మండలంలో మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర-జీకే వీధి : రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల పరిపాలన పూర్తయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని కార్యక్రమాన్ని వందరోజుల పరిపాలనలో ప్రభుత్వం చేస్తున్న పరిపాలన గురించి సాధించిన విజయాల గురించి వివరిస్తూ ప్రజల వద్దకు నేరుగా అధికారులు వెళ్లాలని ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. గూడెం కొత్త వీధి మండలంలో వంచుల పంచాయితీ చెరపల్లి గ్రామంలో డిడిఓ రాజలక్ష్మి, జీకే వీధి పంచాయతీ పరిధి అద్దరి వీధి గ్రామంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, మండల ఇంజనీరింగ్ అధికారి కే జ్యోతి బాబు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రాజెక్ట్ అధికారి ఆదేశాల మేరకు " ఇది మంచి ప్రభుత్వం " అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వంచుల పంచాయితీ చెరపల్లి గ్రామంలో జరిగే ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమానికి స్పెషల్ అధికారిగా మండల ఇంజనీరింగ్ అధికారి జేఈఈ కె జ్యోతి బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పెషల్ అధికారి జ్యోతి బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల పాలనలో సాధించిన విజయాలు అమలుపరిచిన పథకాలు గురించి ప్రజలకు వివరిస్తు ఇది మంచి ప్రభుత్వం అనే స్టిక్కర్ అంటిస్తూ వివరించడం జరిగింది. నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డిఎస్ టీచర్ పోస్టులు భర్తీ చేశారన్నారు. ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచిన పించను అవ్వ తాతలకు అందించడం ఉద్యోగస్తులకు ప్రతి నెల ఒకటో తేదీనే జీతాలు ఇవ్వడం, ధాన్యం కొనుగోలు అన్నదాతలకు బకాయిలు చెల్లింపులు, పంచాయతీ అభివృద్ధి కోసం నిధులు విడుదల, పేదలకు ఆకలి తీర్చే ఐదు రూపాయలకే అన్నా క్యాంటీన్ భోజనం సదుపాయం, ల్యాండ్ టైటిలింగ్ రద్దుచేసి రైతులకు భద్రత కల్పించుట జరిగిందని ప్రజలకు ఆయన వివరించారు. అలాగే పలువురు కూటమి నాయకులు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పుత్తూరు కొండలరావు మండల ప్రధాన కార్యదర్శి, మురళి కోటేశ్వరరావు తెలుగు యువత అధ్యక్షుడు, మొక్కల మహేష్, గొర్ల వీర వెంకట, అంపురంగి ఈశ్వరరావు, గడుతూరి పరమేష్ కొర్ర బలరాం ,సచివాలయం సిబ్బంది, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రహదారులు, కల్వర్టుల నిర్మాణానికి కృషి చేస్తాం

ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి బాలయ్య

విశాలాంధ్ర-చింతపల్లి : మండలంలోని మారుమూల బలపం పంచాయితీ లో ఈ మధ్యకాలంలో అల్పపీడన ద్రోణి ప్రభావంతో దెబ్బతిన్న రహదారులు, కల్వర్టులను స్థానిక సర్పంచ్ కొర్రా రమేష్ నాయుడు తో కలిసి ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, చింతపల్లి 2 ఎంపీటీసీ సభ్యురాలు చిందాడ జయలక్ష్మి లు సందర్శించారు. పంచాయతీ లో గల పలు గ్రామాలు సందర్శించిన వారు ఈమధ్య అల్పపీడన ద్రోణి ప్రభావంతో (తుపాను) కురిసిన వర్షాల కారణంగా నష్ట పోయిన వరి పొలాలు, కల్వర్టు లు పరిశీలించారు.ముఖ్యంగా కల్వర్టులు కొట్టుకొని పోవడం వలన రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని, ఏమైనా జబ్బులు వస్తే ఆసుపత్రికి వెళ్లాలన్నా, అంబులెన్స్ రావాలన్నా చాలా ఇబ్బంది పడుతున్నామనీ గ్రామస్తులు వారి దృష్టికి తీసుకువచ్చారు. కోరుకొండ నుండి బూరుగు బయలు గ్రామాల మధ్య గల కాలువపై కల్వర్టు లేక సుమారు ఆరు గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు.గతంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ ఇబ్బందులను చూసి రహదారులు కల్వర్టుల నిర్మాణానికి హామీ ఇచ్చారని, కానీ ఇంతవరకు ఆ హామీ నెరవేరలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అదే క్రమంలో చెరువూరు నుండి గిల్లేలుబంద మధ్య కాలువపై గల కల్వర్టు ఈ వర్షాలకు కొట్టుకు పోయిందని, దీనివల్ల సుమారు ఎనిమిది గ్రామాలకు రాకపోకలు స్తంభించి పోవడం వలన ఈ ప్రాంత ప్రజలుచాలా ఇబ్బందులు పడుతున్నారని, ఈ రెండు కల్వర్టులు పూర్తి చేసేందుకు కృషి చేయాలని సర్పంచ్ రమేష్ నాయుడు వారికి విన్నవించారు. ఈ విషయాలపై స్పందించిన వారు వాస్తవ పరిస్థితులను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అభిషేక్, ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ల దృష్టి కి తీసుకు వెళ్ళి ఈ రెండు కల్వర్టు ల నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. లోతుగెడ్డ వంతెన నుండి మూలగరువు వరకు మరమ్మత్తు లకు గురైన రహదారి సమస్య ను సంబంధిత శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. పంచాయితిలో గతంలో నిర్మాణం చేపట్టిన గ్రావెల్ రహదారులన్నీ ఈ వర్షాలకు పూర్తి దెబతిన్నాయనీ వాటి నిర్మాణానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ వైస్ సర్పంచ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

ఆర్ఐ, జూనియర్ అసిస్టెంట్‌లకు షోకాజ్ నోటీసులు
కలెక్టర్ శ్యాం ప్రసాద్

విశాలాంధ్ర-సాలూరు: పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని,పనులు పక్కాగా అమలు కావాలని కలెక్టర్ ఏ.శ్యామ్‌ప్రసాద్ అన్నారు.శుక్రవారం స్వచ్ఛతా హీ సేవా నాల్గవ రోజు కార్యక్రమం లో భాగంగా కలెక్టర్ మున్సిపాలిటీలో పారిశుధ్య పనులపై సమీక్ష నిర్వహించారు.ముందుగా కార్యాలయాన్ని తనిఖీ చేశారు.ఉద్యోగులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని ఇంఛార్జ్ కమీషనర్ రాఘవాచారిని అడిగారు.అనంతరం మున్సిపల్ ఛైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. పారిశుధ్య నిర్వహణ మెరుగుపడాలని సూచించారు. సమర్థవంతమైన అధికారిని మున్సిపల్ కమీషనర్ గా నియమించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పారిశుధ్య నిర్వహణ కు ప్రతీ వార్డ్ కి ఒక అధికారిని నియమించి పర్యవేక్షణ చేయాలన్నారు.15 రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు.పట్టణం లో సామాజిక మరుగుదొడ్లును పే అండ్ యూజ్(డబ్బులు చెల్లించి ఉపయోగించడం)పద్ధతిలో నిర్వహించాలని సూచించారు.గుమడాం వద్ద ఎస్.టి.పి.పెట్టడం జరుగుతుందని,పెద్ద బజారులో షాపులు ఏళ్లతరబడి కొంతమంది వ్యక్తుల చేతిలో మాత్రమే ఉంటున్నాయని వాటిని నిరుద్యోగులకు కేటాయిస్తే యువతకు ఉపాధితో పాటు మున్సిపాలిటీకి ఆదాయం చేకూరుతుందని అడుగగా కమిటీ వేసి ఎంత ఆదాయం వస్తుందో చూసుకొని ప్లాన్ ఆఫ్ యాక్షన్ సిద్ధం చేయాలని సిబ్బందికి ఆదేశించారు. లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవడానికి దరఖాస్తు చేసుకున్న పదిహేను రోజుల్లోగా ఇంటిప్లాన్ అప్రూవల్ ను సమర్పించాలని సూచించారు. ప్లాన్ అప్రూవల్ ఉంటేనే ఇల్లు కట్టుకోవడానికి బ్యాంక్ ఋణం మంజూరు చేస్తుందన్నారు. వందపడకల ఆసుపత్రి నిర్మాణ వ్యయం 29 కోట్లకు పెరిగిందని నిధుల సమస్య కారణంగా జాప్యం జరుగుతుందన్నారు.ఇసుక ఉచితంగా సరఫరా చేస్తున్నామని భామిని మండలం కాట్రగెడ్డ వద్ద నిల్వ ఉందని ఆన్లైన్ లో బుక్ చేసుకోవచ్చునని తెలిపారు.స్థానిక ఇసుకరీచ్ లనుండి నాటుబళ్లతో నిర్మాణ అవసరాలకు తరలించవచ్చని ట్రాక్టరు లతో తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.మద్యం సేవించి విధులకు హాజరయిన ఉద్యోగికి షోకాజ్ నోటీసు జారీచేశామన్నారు.రెవిన్యూ వసూలులో చాలా వెనకబడి ఉండడంతో ఆర్ఐ కి షోకాజ్ నోటీసు జారీ చేశామన్నారు.

పోషకాహారం, జాగ్రత్తలపై గర్భిణులకు అవగాహన

విశాలాంధ్ర-జిమాడుగుల : మండల కేంద్రంలో సింగర్బ గ్రామంలో గర్భిణీలకు. బాలింతలు ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల వరకు పిల్లలు తీసుకోవలసిన పోషకాహారం, జాగ్రత్తలు వివరించినట్లు సూపర్వైజర్ విజయలక్ష్మి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అనంతరం వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రథమ సంస్థ నుంచి తిరుపతిరావు హాజరు అవ్వడం జరిగింది. సెక్టార్ సూపర్వైజర్ ఎం లక్ష్మి మిగతా సెక్టార్ సూపర్వైజర్స్ విజయలక్ష్మి, సత్యవతి, పద్మావతి, లక్ష్మీ మణికుమారి, అంగన్వాడి కార్యకర్తలు జి ఎం ఎస్ కే ఆశ తల్లులు పాల్గొన్నారు.

ఇది ప్రజా ప్రభుత్వం... ప్రజల కోసమే మేము

విశాలాంధ్ర-అనంతగిరి : రాష్ట్ర ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసిన సందర్భంగా ' ఇది మంచి ప్రభుత్వం ' కార్యక్రమం ప్రజల ముందుకు తీసుకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో ఘనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా అనంతగిరి మండలం లో అధికారికంగా బొర్రా పంచాయతీ లో పులుగుడ గ్రామం లో ఏర్పాటు చేశారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథి గా తెదేపా పార్టీ ఇన్ చార్జి దొన్ను దొర పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజనులతో మమేకం అయి కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అయిందని సూపర్ సిక్స్ హామీల్లో భాగమైన పేదవారికి పెన్షన్ అందించడం జరిగింది. ప్రతి నెల ఒకటోతారీఖు న ప్రతి ఒక్కరికీ అందిస్తున్నామని గుర్తుచేశారు. త్వరలో మహిలకు ఉచిత గ్యాస్, మహిళ ఖాతా లో 15వందల రూపాయలు అందించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన పొరపాట్లు వలన అవన్నీ సరి చేసి త్వరలో ప్రజలకు సూపర్ 6 పథకాలు అందిస్తామని స్పష్టం చేశారు. గత ఏడాది ఇవ్వవలసిన అమ్మవడి డబ్బులు ఎగ్గొట్టి ఈ ప్రభుత్వం మీదకు నెట్టు తున్నారని ఏ కార్యక్రమం చేసినా చట్ట బద్ధత లేకుండా చేసి కూటమి ప్రభుత్వం పై నిందలు వేయడం సరికాదని ఇది ప్రజలు అర్థం చేసుకోవాలని తెలిపారు. పులుగుడా గ్రామం లో రహదారి, మంచి నీరు, హౌసింగ్ కావాలని అందుకోసం ఎదురచూస్తున్నమని గ్రామస్తులు తెలిపారు. తప్పక ఇవి మంజూరు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండల పరిషత్ అధికారి నగేష్, ఇన్ ఛార్జ్ తాసిల్దార్ మాణిక్యం, అర్. ఐ శంకర్రావు, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ అప్పారావు, జనసేన నాయకులు మురళి, బిజెపి నాయకులు తెదేపా ఎస్.సి సెల్ ప్రతినిధి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ఇది మన మంచి ప్రభుత్వం

విశాలాంధ్ర-అనంతగిరి : మండలంలోని అనంతగిరి పంచాయతీ లక్ష్మిపురం గ్రామంలోని శుక్రవారం టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఆంటిపర్తి బుజ్జిబాబు ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.. పార్టీ ఆదేశాలకు మేరకు కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆంటిపర్తి బుజ్జిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి, వందరోజుల్లో మంచిపాలనకు సీఎం నారా చంద్రబాబు నాంది పలికారన్నారు. రాష్ట్ర ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ బుర్జా లక్ష్మి మాట్లాడుతూ గిరిజన గ్రామాలు మంచి రోజులువచ్చాయన్నారు. వందరోజుల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి చేసారన్నారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యవర్గ సభ్యులు మోషియా జోగులు, ప్రధాన కార్యదర్శి తెడబారికి ఆనందరావు, ఉపాధ్యక్షులు సమర్ది దొన్ను, అరకు పార్లమెంట్ నేగల సుందరరావు, యువ నాయకులు మట్టం శ్యామ్ సుందర్, దయానిధి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు..

ఐటిడిఎ పీవో సి.యశ్వంత్ కుమార్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే జయకృష్ణ

విశాలాంధ్ర-సీతంపేట : పాలకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మక. జయక్రిష్ణ శుక్రవారం మర్యాదపూర్వకంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి యశ్వంత్ కుమార్ రెడ్డిని కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనుల సమగ్ర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలని గిరిజన ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని పీవోను కోరారు.

మండలంలో 100 రోజుల్లో మంచి ప్రభుత్వం

విశాలాంధ్ర- వై.రామవరం: వై.రామవరం మండలం లో పలు గ్రామాల్లో శుక్రవారం 100రోజుల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహించారు. చవిటీ దిబ్బలు గ్రామం లో ఎంపీడీవో బాపన్న దొర, అగ్రికల్చర్ ఏఓ ఉషారాణి ప్రభుత్వం చేపట్టిన పడకల పై ప్రజలకు అవగాహన కల్పించారు. పలువురు రైతులకు మినుములు విత్తనాలు పాకెట్ లు అందించారు. గ్రామంలో పాడై ఉన్న పంచాయితీ భవనాన్ని పరిశీలించి, భవన నిర్మాణానికి ప్రతిపాదనలు చేశారు. కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి చిట్టిబాబు, పంచాయితీ అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

డీఎస్పీని కలిసిన కొండబాబు



విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ డిఎస్పీగా ఎం రాంబాబు బాధ్యతలు చేపట్టిన తర్వాత,శుక్రవారం పాలకొండ నగర పంచాయతీ మాజీ చైర్ పర్సన్ ప్రతినిధి తెలుగుదేశం పార్టీ అగ్ర నాయకుడు పల్ల కొండలరావు డిఎస్పి ఎం. రాంబాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛని అందజేశారు, ఆయనతోపాటు సత్య సాయి విద్యాసంస్థల అధినేత దూబ వెంకటరమణ మాస్టారు తదితరులున్నారు.

అన్నదానానికి ఆయుర్వేద వైద్యులు బియ్యం వితరణ

విశాలాంధ్ర-ఎటపాక: అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో ఏర్పాటుచేసిన వినాయక ఉత్సవా కార్యక్రమానికి గాను ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ అన్నదాన కార్యక్రమానికి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 50 కేజీల బియ్యాన్ని ట్రస్ట్ సభ్యుల ద్వారా ఉత్సవ కమిటీ వారికి అందజేసారు. సబ్కా మాలిక్ ఏక్ హై అందరి దైవం ఒకటే అందరూ సుఖశాంతులతో ఉండాలని శాంతిభద్రతలను కాపాడుకోవాలని సోదర భావాన్ని పెంపొందించుకోవాలని అందరి సంతోషమే తన సంతోషమని భావిస్తూ ఈ కార్యక్రమాన్ని శాంతియుత వాతావరణం లో జరిపించాలని జమాల్ ఖాన్ ఈ సందర్భంగా కోరినారు.

ప్రతీ గ్రామంలోనూ స్వచ్ఛతా కార్యక్రమాలు

విశాలాంధ్ర-బెలగాం : ప్రతీ గ్రామంలోనూ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు చెప్పట్టాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్వచ్ఛతా హీ సేవా నాల్గవ రోజు కార్యక్రమంలో భాగంగా సాలూరు పురపాలక శాఖ పరిధిలోని రోడ్లు, పరిసరాల పరిశుభ్రతను, శానిటేషన్ ను పరిశీలించారు. పారిశుద్ధ పనుల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుధ్య పనులలో నిర్లక్ష్యం వహించవద్దని కలెక్టర్ సిబ్బందిని హెచ్చరించారు. పురపాలక శాఖ సిబ్బందితో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర శుక్రవారం స్వచ్ఛతా హీ సేవా నాలుగవ రోజు కార్యక్రమంలో భాగంగా స్థానిక 21వ వార్డులో ఆయన పర్యటించారు. మున్సిపల్ చైర్ పర్సన్ బి. గౌరీశ్వరితో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక మొక్క నాటి దానికి జీవం పోస్తే ,అదే మొక్క పెరిగి చెట్టుగా మారి మనకు ప్రాణం పోస్తుందని విజయచంద్ర అన్నారు. గాలిలో ఉండే కార్బన్ డయాక్సైడ్ ను తొలగించి మనకు స్వచ్ఛమైన ఆక్సిజన్ ను అందిస్తుందని తెలిపారు. నేడు మొక్కలు నాటితే భావి తరాలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కురుపాంలో నాల్గవ రోజు స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా ఆధ్వర్యంలో పారిశుధ్య పనులను అధికారులు నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా కురుపాం నియోజకవర్గ కేంద్రంలో స్థానిక మంతిన వలస వీదిలో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తను తొలగించి, బ్లీచింగ్ చల్లారు. దోమలు వృద్ధి చెందకుండా దోమల మందును గ్రామంలో పికారి చేసారు. కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మూగజీవాల అక్రమ రవాణా చేస్తున్న మూడు వాహనాలు సీజ్

విశాలాంధ్ర-పాచిపెంట : నిబంధనలకు విరుద్ధంగా మూగజీవాలను ఎక్కించి రవాణా చేస్తున్న మూడు బొలెరో వాహనాలను ఆనిమల్ ట్రాన్స్పోర్టేషన్ రూల్స్ కింద సీట్ చేసినట్లు పాచిపెంట ఎస్సై వెంకట సురేష్ తెలిపారు శుక్రవారం ఉదయం పీకోనవలస చెక్ స్ట్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా మూడు బొలెరో వాహనాలలో ఒడిశా నుండి మానాపురం ఎద్దులను దున్నపోతులను నిబంధనలకు విరుద్ధంగా కిక్కిరిసిపెట్టి మూగజీవాలను రవాణా చేస్తున్న వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకట సురేష్ తెలిపారు. వీటిని తరలించేందుకు ఎలాంటి అనుమతలు లేనందున వాహన ఉదయం 11 గంటలకు ప్రాంతంలో ఈ కొనవలస చెక్ పోస్ట్ వద్ద పాచిపెంట ఎస్సై మరియు సిబ్బంది వాహనాల తనిఖీలు చేస్తుండగా ఒరిస్సా నుంచి మానాపురం వైపు మూడు బొలెరో వాహనాలు వాటిలో ఒక దానిలో ఎద్దులు మిగల రెండింటిలో దున్నపోతులను ఒకదానిపై ఒకటి ఎక్కించి వాటికి ఇబ్బంది కలిగించే విధంగా వాటిని రవాణా చేస్తూ ఉండటం వలన వాహన దారులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఇది మంచి ప్రభుత్వం గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-కూనవరం : గ్రామ పంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ హేమంత్ అధ్యక్షతన కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మల్లంపల్లి హేమంత్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ వంద రోజుల్లో సాధించిన సంక్షేమ మరియు అభివృద్ధి గురించి వివరించారు. మొదటిగా 3000 పెన్షన్ ని 4000గా చేసి ముందుగా ఇస్తానన్న మూడు నెలల పెన్షన్ ని కలిపి ఒకేసారి 7000 రూపాయలు ఇచ్చారన్నారు. మెగాడియస్సి 16437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం.స్థానిక సంస్థలకు 1452 కోట్లు నిధులు మంజూరు చేసి నిర్వీర్యం అయిన పంచాయతీలకు తిరిగి ప్రాణం పోశారు. ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ రాష్ట్రంలో ఉన్న అన్ని పంచాయితీలను ఒక తాటి మీదకు తెచ్చి ఒకే సారి గ్రామ సభ నిర్వహించి రికార్డ్ సృష్టించారు.5రూపాయలకే అన్నం పెట్టే 100 అన్నకాంటిన్లు ప్రారంభించారన్నారు. దీనికి సంభందించి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను పంచాయితీ సిబ్బంది కూటమి నాయకులు కలిపి ఇంటింటికి తిరిగి పంచారు.ఈ కార్యక్రమం లో కూనవరం సర్పంచ్ హేమంత్, తహసీల్దారు, ఎంపీడీఓ కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

26 నుంచి హైదరాబాద్‌లో అతిపెద్ద ఎక్స్‌పో ఎడిషన్

విశాలాంధ్ర-పాడేరు : 2023లో అత్యంత విజయవంతమైన ఎడిషన్ తర్వాత, అనలిటికా అనకాన్ ఇండియా మరియు ఇండియా ల్యాబ్ ఎక్స్‌పోతో పాటు ఫార్మా ప్రో & ప్యాక్ ఎక్స్‌పో సెప్టెంబర్ 26-28 వరకు భారతదేశంలోని ఫార్మా హబ్ అయిన హైదరాబాద్‌లో తమదైన ముద్ర వేయడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ సంవత్సరం కార్యక్రమంలో 14కి పైగా దేశాల నుండి 500కి పైగా టెక్నాలజీ సప్లయర్‌లు పాల్గొంటున్నారు. ఫార్మాస్యూటికల్, ఎనలిటికల్, బయోటెక్నాలజీ మరియు ఆర్%డ%డి రంగాలకు పరివర్తన అనుభవాన్ని సృష్టించేందుకు ట్రెయాడ్ ఈవెంట్ రూపొందించబడింది. రాబోయే ఎడిషన్ గురించి మెస్సే మున్‌చెన్ ఇండియా సీఈఓ భూపిందర్ సింగ్ మాట్లాడుతూ "అనలిటికా అనకాన్ ఇండియా, ఇండియా ల్యాబ్ ఎక్స్‌పో, ఫార్మా ప్రో&ప్యాక్ ఎక్స్‌పో యొక్క అతిపెద్ద ఎడిషన్‌ను మేము హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నామన్నారు.

ఇది మంచి ప్రభుత్వం... విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంపై శుక్రవారం జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఇంటికి కరపత్రాలు, స్టిక్కర్లను అందించడం కాకుండా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను స్పష్టంగా వివరించాలని ఆదేశించారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో అందుతున్న అర్జీలను ప్రజా సమస్యల పరిష్కార వేదిక పోర్టల్ లో నమోదు చేయాలని ఆయన సూచించారు.స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ పై గ్రామ సభలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజల అభిప్రాయాలు సేకరించి వాటిని పొందుపరచాలని చెప్పారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ పై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి అవగాహన కలిగించాలని ఆయన సూచించారు.

వైద్యాధికారులు ఆసుపత్రుల్లో ఉండాలి : వైద్యాధికారులు అందరూ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రాథమిక వైద్య కేంద్రానికి వస్తున్న ఎవరు కూడా ఇబ్బందిగా గురి కారాదని ఆయన స్పష్టం చేశారు. ఈవీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



దుంబ్రిగుడ: మండలంలో స్థానిక టిడిపి నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం" ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని నిర్వహించారు.కొర్రాయి పంచాయతీ కేంద్రంలో సర్పంచ్ పి కొములు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించి, ఇంటింటికి టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టి వందరోజుల్లో చేసిన పనులపై కరపత్రాలను పంచిపెట్టారు. మండల కేంద్రంలో టిడిపి మండల అధ్యక్షుడు టి సుబ్బారావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించి ప్రతి గడపగడపకు కరపత్రాలను అంటించారు. కితలాంగి పంచాయతీలోని అరకు పార్లమెంట్ కోశాధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వ0 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.టి.యు.సి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎం స్వామి, ఎంపీటీసీ ఎం గీత,ఎంపీడీవో బి ఉషారాణి, పంచాయతీ కార్యదర్శి విజయ్, ఉపాధి హామీ సిబ్బంది శాంతకుమారి, డా లిమ్మ, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కే భాస్కర్ రావు టిడిపి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

24 నుడి పీసా గ్రామ సభలు

విశాలాంధ్ర-వై.రామవరం : వై.రామవరం మండలం లో ఈ నెల 24 నుడి అక్టోబర్ 5 వరకు పీసా చట్టం పై గ్రామసభ లు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కె.బాపన్న దొర తెలిపారు. మండల లెవెల్ అధికారులు పాల్గొని షెడ్యూల్ తెగల కు సంబంధించి న ఓటర్ల లో వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీ లను ఎంపిక చేయడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు.

వెంకట బైరిపురంలో సబ్ కలెక్టర్ సందర్శన

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ మండలంలోని ఆకస్మికంగా సందర్శించారు. వెంకట బైరిపురం గ్రామంలోని ఫ్రీ హోల్డ్, అతుకుబడి భూములు ప్రక్రియ గురించి రైతుల సాగుభూముల విషయమై ఆయన రైతులతో మాట్లాడారు. తహసిల్దార్ షేక్ ఇబ్రహీం వెంకట బైరిపురం ఫ్రీ హోల్డ్ భూముల వివరాలను సబ్ కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్వాతి, స్థానిక వీఆర్వో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.